@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | గురువారం, 02 నవంబర్ 2023 | పేజీలు: 04





## మంచి వ్యక్తిని చూసి ఓటెయ్యండి..

### ప్రలోభాలకు లొంగితే నష్టపోయేది మనదే..

- బీఆర్ఎస్ మాత్రమే ప్రజలకు మంచి చేసేది..
- నిరంతర కరెంట్ ఇస్తున్నది కూడా తెలంగాణలోనే..
- సత్తుపల్లి, ఇల్లందు సభలో సీఎం కేసీఆర్ పిలుపు

నేటి ఫోకస్ న్యూస్, సత్తుపల్లి/ఇల్లందు, నవంబర్ 01:

ఎన్నికల్లో ఓటును అలవోకగా వేయొద్దు. మీ తలరాత మార్చేది.. భవిష్యత్‌ను తీర్చిదిద్దేది మీ ఓటే అని ముఖ్య మంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఒక ఒరవడిలో కొట్టుకు పోకుండా, పైసల కు, ప్రలోభాలకు ఓటు వేయొద్దు. మీరు ఆలోచించి చైతన్యంతో నిజమే దో ఆలోచించి ఓటు వేయాలి. ఎన్నిక ల్లో ప్రజలు గెలిచే స్థితి రానంత వర కు ఈ దేశం ఇలానే ఉంటదని కేసీఆర్ అన్నారు.ఇల్లందు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇల్లందు చాలా ఉద్యమాలు జరిగిన ప్రాంతం.. చాలా చైతన్యం ఉండే ప్రాంతం.. పోరాటాల పురిటిగడ్డ అని కేసీఆర్ పేర్కొన్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడు పార్టీకి ఒకరు నిలబడుతారు. బీఆర్ఎస్ తరపున హరిప్రియ ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్ తరపున ఎవరో ఒకరు నిలబడుతారు. నవంబర్ 30న ఎన్నికలు జరిగేది ఖాయం.. మిగతా 2లో..



## బీజేపీ-జనసేన పొత్తు తేలిన సీట్ల లెక్కలు

- గ్రేటర్ సిటీలో కీలకమైన సీటు జనసేనకే..!

2



## నేడు మంథనిలో రాహుల్ పర్యటన

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్1:

నేడు మంథని నియోజకవర్గంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటించను న్నారు. హెలికాప్టర్‌లో రాహుల్ గాంధీ అంబట్‌పల్లికి చేరుకోనున్నారు. అంబట్ పల్లిలో ఉదయం 7.30 గంటలకు నూతన గ్రామపంచాయతీ మిగతా 2లో..

## కేసీఆర్ దోచుకున్న డబ్బులన్నీ కక్కిస్తా

- తెలంగాణలో దొరల రాజ్యాన్ని తరిమేద్దాం..
- తెలంగాణకు శనిలా పట్టిన సీఎం కేసీఆర్
- కల్వకుర్తి సభలో రాహుల్ పిలుపు



నేటి ఫోకస్ న్యూస్, మహబూబ్‌నగర్-నవంబర్1:

బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి దోచుకున్న డబ్బు లను కక్కించాలని రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు. తెలంగాణకు కేసీఆర్ రాజులాగా వ్యవహరిస్తున్నారని, దొరల తెలంగాణకు ప్రజలకు మధ్య ఈ ఎన్నికలు యుద్ధమన్నారు. కేసీఆర్ లూటీ చేసిన డబ్బుల్ని మీ అకౌంట్లలో వేసేలా ప్రయత్నం చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ని యోజకవర్గంలో విజయభేరి యాత్ర పేరుతో తెలం గాణ కాంగ్రెస్ సభ నిర్వహించింది. ఈ సభలో రాహు ల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీపై ఆరోపణలు చేశారు. 'నాకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని కూడా గుంజుకున్నారు. దాం తో నేను ఆ ఇంటిని సంతోషంగా మిగతా 2లో..

### అధికారంలోకి రాగానే ఓబీసీ కులగణన

2

- బీజేపీ, బీఆర్ఎస్‌లకు బీసీలకు అధికారం ఇవ్వడం నచ్చదు
- కుల గణనకు రెండు పార్టీలు ఒప్పుకోవడం లేదు
- జడ్చర్ల కాంగ్రెస్ విజయ భేరి బస్సు యాత్రలో రాహుల్?

## కేసీఆర్‌ను గద్దె దించాలంటే కలసి పోరాటం

- అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందే
- వివేక వెంకటస్వామి చేరికతలో వెయ్యేనుగుల బలం
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్1:

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలంటే అంతా కలిసికట్టుగా పనిచేయా లని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అవినీతి, కుటుంబ పాలనకు తెలంగాణలో తెర దించాలన్నారు. ఇది కాంగ్రెస్‌తోనే సాధ్యమ న్నారు. బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరిన వివేక్ వెంకటస్వామిని కూడా ఇదే కోరడం జరిగిం దన్నారు. గాంధీ కుటుంబంతో వివేక్‌కు ఎంతో అనుబంధం ఉందని తెలంగాణ పీసీసీ అధ్య క్షుడు రేవంత్ రెడ్డి మిగతా 2లో..



## కాంగ్రెస్‌తో లెఫ్ట్ పార్టీల పొత్తుపై కీలక భేటీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్1:

కాంగ్రెస్‌తో లెఫ్ట్ పార్టీల పొత్తుపై కీలక భేటీ జరగనుంది. గత కొద్దిరోజులుగా పొత్తుపై సందిగ్ధం కొనసాగుతోంది. కాసేపట్లో వేర్వేరుగా సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. పొత్తు, సీట్ల మిగతా 2లో..

## ఢిల్లీ దొరలకు గల్లీ ప్రజలకు మధ్య పోరాటం

### అందుకే కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేస్తున్నారు



- తెలంగాణ పౌరుషానికి ప్రతీకైన కేసీఆర్
- కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి
- కామారెడ్డి ప్రజలను కోరిన మంత్రి కేటీఆర్
- బిక్కనూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి కేటీఆర్ నేతలకు దిశానిర్దేశం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్1:

తెలంగాణ పౌరుషానికి ప్రతీకైన కేసీఆర్?ను భారీ మెజార్టీతో గెలిపిం చుకోవాలని మంత్రి కేటీఆర్ కామా రెడ్డి ప్రజలను కోరారు. జిల్లాలోని బిక్కనూర్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్.. అనం తరం నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికల్లో దిల్లీ దొరలకు.. గల్లీ ప్రజలకు మధ్య పోరాటం జరుగుతోందని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ అన్నారు. రైతులను బిచ్చగాళ్లని అవమానించిన కాంగ్రెస్? డిపాజిట్లు గల్లంతు చేయాలని మంత్రి కేటీఆర్.. కామారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైతు బంధు దుబారా అంటారన్నారు. ఈ 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బంధు వద్దనే వాళ్లు తమకు కావాలా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ మట్టిబిడ్డ కేసీఆర్ మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెలను.

ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

## కేసీఆర్ మీద పోటీ అంటే పోచమ్మ గుడి ముందే పోట్టేలును కట్టేసినట్టే: కేసీఆర్

**నేటి ఫోకస్ న్యూస్, కామారెడ్డి-నవంబర్1:**

ముఖ్యమంత్రి కేసీఆర్ కొడంగల్‌కు రాకపోతే తానే కామారెడ్డిలో కేసీఆర్‌పై పోటీ చేసి ఓడిస్తనని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య లపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చురకలు వేశారు. కేసీఆర్‌ను సవాల్ చేసుడంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలు ను కట్టేసినట్టే అని రేవంత్‌ను హెచ్చరించారు. కామారెడ్డి నియోజక వర్గంలోని బిక్నూరులో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సభలో బుధవా రం మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. 'ఉద్యమ సమయంలో తెలంగాణ బిడ్డలపై తుపాకీ ఎక్కు పెట్టిన రైఫిల్ రెడ్డి కేసీఆర్‌ను ఓడిస్తడట కామారెడ్డిల. కేసీఆర్ ఆగస్టు 21వ తేదీన కామారెడ్డిలో పోటీ చేస్తనని ప్రకటించినప్పటి నుంచి ప్రతిపక్షాలకు ఫ్యూజ్‌లు ఎగిరిపోయినయ్. అందుకే ఏదోదో మాట్లాడు తున్నరు. కేసీఆర్ ఏదో చెడగొడుతందుకు వస్తున్నడని దుష్ప్రచారం చేస్తున్నరు. వాస్తవానికి సీఎం కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గ అభివృ ద్ధి కోసమే కేసీఆర్ ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నడు. నవంబర్ 9 తారీ ఖు నాడు కేసీఆర్ నామినేషన్ వేస్తుండ్రు. ఆ రోజు ఇంటికి ఒక్కరు చొప్పున కేసీఆర్ సభకు తరలిరావాలి' అని పిలుపునిచ్చారు. 'కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు వస్తడంటరు. అట్లనే ఇప్పుడు కామారెడ్డికి కేసీఆర్ వస్తున్నరు. కామారెడ్డిలో షబ్బీర్ అలీ ఇప్పటికే గంపన్న చేతిలో ఓడిపోయిండు. ఇప్పుడు కేసీఆర్ పోటీకి వస్తుండంటే ఆయన పోటీకి భయపడుతుండు. బీజేపీ ఆయన కూడా కేసీఆర్ మీద పోటీ అంటే వెనకముందు అయితున్నడు. ఎన్నికల్లో ఎవని ప్రలోభాలకు లొంగొద్దు. బీజేపోడు ఇచ్చే పిప్పర్ మెంట్లకు, బిస్కెట్లకు ఆశపడొద్దు. కేసీఆర్‌ను గెలిపించుకుని ధమ్ బిర్యానీ తినాలి. కాంగ్రెసోడు, బీజేపోడు ఓటు కోసం ఏమిచ్చినా తీసుకోండ్రి. బీజేపోళ్లు సలాకా ఇచ్చినా తీసుకోండ్రి, సిమెంటు ఇచ్చినా తీసుకోండ్రి. ఎందుకంటే అవన్నీ మనల్ని ముంచి ఎత్తుకెళ్లిన గుజరాత్ దొంగ పైసలు. ఎవరేమిచ్చినా తీసుకుని ఓటు మాత్రం కేసీఆర్‌కే గుద్దుండ్రి. మోసాన్ని మోసంతోటే జయించాలి. ముల్లుముల్లుతోటే తియ్యాలి' అని మంత్రి కేటీఆర్ హితవు పలికారు.

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం: హరీశ్‌రావు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్1:**

ఎల్బీనగర్‌లో మంత్రి హరీష్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నేత ముద్ద గౌని రామ్మోహన్ గౌడ్, ప్రసన్న లక్ష్మి దంపతులు, ఇతర నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రామ్మోహన్ గౌడ్ ఉద్యమకారుడని.. తమతో కలిసి పని చేశాడన్నారు. సహచరుడినీ కాపాడుకోవాలి అని వచ్చామని తెలిపారు. కష్టకాలంలో పార్టీ కోసం పని రామ్మోహన్ గౌడ్ పనిచేశారన్నారు. ముక్కు సూటితత్వం ఉన్న మనిషి అని పేర్కొన్నారు. రెండు సార్లు టికెట్ ఇచ్చామని... స్వల్ప మెజార్టీతో ఓడిపోయారని హరీష్ రావు తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు తోడ్పాటును రామ్మోహన్ గౌడ్ అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి టికెట్ ఆశించి భంగపడ్డారని హరీష్ రావు తెలిపారు. రామ్మోహన్ గౌడ్ కు బీఆర్ఎస్ పార్టీ తగిన ప్రాధాన్యమిస్తుందన్నారు. ఆయన వెంట వచ్చే కార్యకర్తలకు సైతం తగిన అవకాశాలు ఉంటాయన్నారు.పార్టీ ప్రతినిధిగా తాను వచ్చానన్నారు. కాంగ్రెస్ గెలిచేది లేదని.. డబ్బాలో రాళ్ళు వేసి కొడుతున్నారన్నారు. అన్ని సర్వేలు బీ ఆర్ఎస్ గెలుపు ఖాయం అంటున్నాయన్నారు. హైకమాండ్ ఢిల్లీలో ఉండే పార్టీ కావాలా? గల్లీలో ప్రజల మధ్య ఉండే పార్టీ కావాలా అని ప్రజలు ఆలోచిస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

### బీజేపీ-జనసేన పొత్తు..

## తేలిన సీట్ల లెక్కలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్1:**

పోటీ చేయకుండా ఉంటే పార్టీ ఉనికే ప్రశ్నార్థకమవుతుంది. ఎన్నికలకు దూరంగా ఉంటే కేడర్ మనోస్థైర్యం దెబ్బతింటుంది. అందుకే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలనుకుంది జనసేన. ముందే 32 సీట్లు ప్రకటించింది. అయితే బీజేపీ నాయకత్వం రంగంలోకి దిగటంతో తెలంగాణలో రెండుపార్టీల మధ్య పొత్తుకు రూట్ క్లియరైంది. కాకపోతే జనసేనకు బీజేపీ ఎన్ని సీట్లు ఇస్తుందన్నదే రెండుపార్టీల్లో ఇప్పుడు హాట్‌టాపిక్. జనసేన 20కి పైనే సీట్లు అడుగుతున్నా పదీ పదకొండుకే పరిమితమయ్యేలా ఉందట కమలం పార్టీ. తెలంగాణలో జనసేనకు 9 సీట్లు ఇచ్చేందుకు బీజేపీ అగ్రనాయకత్వం అంగీకరించినట్లు తెలిసింది. అయితే జనసేన సీట్లకు డిమాండ్ చేస్తుండటంతో.. మరో రెండు సీట్లు పెంచి 11దాకా ఇవ్వడానికి బీజేపీ నాయకత్వం సిద్ధపడిందంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆంధ్ర ప్రాంత ఓటర్లు ఎక్కువగా ఉన్న కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, ఎల్బీనగర్ వంటి సీట్లని జనసేన కోరుకుంటోంది. అయితే వీటిలో కూకట్‌పల్లిని జనసేనకు కేటాయించేందుకు బీజేపీ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఏపీతో సరిహద్దులు పంచుకునే ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మిగిలిని సీట్లు కేటాయించే అవకాశం ఉంది.తెలంగాణలో బీజేపీ అభ్యర్థుల తుదిజాబితాపై అధిష్ఠానంతో చర్చించేందుకు ఢిల్లీ చేరుకున్న కిషన్ రెడ్డి మంగళవారం రాత్రి పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. బీజేపీ తెలంగాణ ఎన్నికల ఇంచార్జి ప్రకాశ్ జవదేకర్, తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి తరుణ్ చుగ్, సునీల్ బన్సల్ కూడా ఈ భేటీలో పాల్గొన్నట్టు తెలిసింది. అదే సమయంలో రాజస్థాన్ మలి జాబితాపై కసరత్తు కోసం కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా నడ్డా నివాసానికి చేరుకోవటంతో పొత్తు అంశాలతో పాటు, అభ్యర్థుల ఖరారుపై చర్చ జరిగింది. తెలంగాణలోని 119 స్థానాల్లో రెండు విడతలుగా 53 సీట్లకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. మిగతా 66 స్థానాల్లో జనసేనకు ఇచ్చే సీట్లు పోను మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు తెలంగాణ కోర్ కమిటీ నేతలు నడ్డా నివాసంలో సమావేశమయ్యా రు. ఈ సాయంత్రం బీజేపీ హెడ్‌క్వార్టర్స్‌లో నడ్డా అధ్యక్షతన బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం కూడా జరగనుంది. దీంతో ఈరోజే కసరత్తు కొలిక్కిరావచ్చని భావిస్తున్నారు. జనసేనతో పొత్తుకు బీజేపీ అగ్రనాయకత్వం నిర్ణయించినా కొన్ని సీట్ల విషయంలో పార్టీ శ్రేణులనుంచి అభ్యంతరాలు మొదలయ్యాయి. కూకట్‌పల్లి సీటు ఇవ్వొద్దంటూ ఆ నియోజకవర్గ కమలం కార్యకర్తలు ముందే నిరస నకు దిగారు. శేరిలింగంపల్లి సీటు విషయంలోనూ అక్కడి నేతలు పట్టుదలతో ఉన్నారు. జనసేన గురిపెట్టిన సీట్లలో బీజేపీ ఆశావహు ల్లో టెన్షన్ మొదలైంది. తమ స్థానాలు జనసేనకు ఇచ్చే ప్రసక్తేలేదని కొందరు తేల్చిచెబుతున్నారు. టీడీపీ ఎన్నికల బరిలో లేకపోవటంతో సీమాంధ్రులు ఎక్కువగా ఉండే నియోజకవర్గాలలో తమకు అనుకూలిస్తుందని జనసేన భావిస్తుంటే.. అక్కడి సీట్లు వదులుకునే ముచ్చటే లేదంటున్నారు బీజేపీ నేతలు. దీంతో సీట్ల సంఖ్య విషయంలో జనసేన కాస్త తగ్గినా.. కోరుకున్న సీట్ల విషయంలో మాత్రం పేచీలు తప్పేలా లేవు.

# మంచి వ్యక్తిని చూసి ఓటెయ్యండి

(మొదటి పేజీ తరువాయి..)

డిసెంబర్ 3న ఎవరో ఒకరు గెలిచేది ఖాయం. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గుడస్తుంది. రాజకీయ పరిణితి, ప్రజాస్వామి పరిణితి రావాల్సిన అసవరం ఉంది. ఇది గంభీరమైన సమస్య. మీ శక్తి లేకపోతే మేం చేసేది ఏం లేదు..మీలో ఒకడిగా, కొట్లాడి తెలంగాణ తెచ్చిన వ్యక్తిగా చెబుతున్నాను.. అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ ఏదీ..? చరిత్ర ఏందీ..? దృక్పథం ఏంది..? ప్రజల గురించి ఏం ఆలోచిస్తుంది ఆ పార్టీ అని తెలుసుకోవాలని కేసీఆర్ సూచించారు. ఎమ్మెల్యేల ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడతుంది. మంచి ప్రభుత్వం గెలిస్తే మంచి పనులు జరుగుతాయి. చెడు ప్రభుత్వం గెలిస్తే చెడ్డ పనులు జరుగుతాయి. కాంగ్రెస్, టీడీపీ పాలన చరిత్ర మీకు తెలుసు. అందరి చరిత్రలు మీ చేతిలో ఉన్నాయి. వ్యవహారశైలి, నడకలు, వారు అవలంభించిన పద్దతులు మీ ముందున్నాయి. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దు. స్థిరంగా ఆలోచించాలి. ఏం చేస్తే లాభం జరుగుతదో ఆ దారి పట్టాలి. అదే ప్రజాస్వామ్యానికి దారి. ఓటును అలవోకగా వేయొద్దు. తమాషా కోసం వేయొద్దు. కారణం ఏందంటే ఈ దేశంలో ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధం ఓటు. మీ తలరాత మార్చేది.. భవిష్యత్‌ను తీర్చిదిద్దేది మీ ఓటే. హైదరాబాద్‌లో మేం పని చేస్తున్నామంటే అది మీరు ధారపోసిన శక్తే. మీ శక్తి లేకపోతే మేం చేసేది ఏం లేదు. ఓటు వేసే ముందు నిజమైన పంథా ఎంచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. అందుకే మన అమూల్యమైన ఓటు సన్నాసికి వేస్తున్నామా..? సరైన వ్యక్తికి వేస్తున్నామా..? అని ఆలోచన చేయకపసోతే మనమే ఓడిపోతాం అని కేసీఆర్ అన్నారు. మన బతుకులను ఎవరు మార్చలేరు. ఈ విషయాలను మీరు ఆలోచన చేయాలి. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత ఎన్నో కార్యక్రమాలు జరిగాయి మీకు తెలుసు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది పది.. చేసింది వంద. దళితబంధు పెట్టమని ఎవరూ చెప్పలేదు. ఇంటింటికి మంచినీళ్లు ఇస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పలేదు. రైతుబంధు, రైతుబీమా కూడా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టలేదు.. కానీ చేసుకుంటూ పోయాం అని కేసీఆర్ పేర్కొన్నారు.ఇల్లందులో చాలా ఉద్యమాలు జరిగాయి.. పోరాటాల పురిటిగడ్డ ఇదని సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో 24 గంటల కరెంట్ ఇచ్చే ఒకే రాష్ట్రం తెలంగాణ. మేనిఫెస్టోలో మేము పెట్టింది పది.. కానీ అమలు చేసింది వంద. దళితబంధు, రైతుబంధు మేనిఫెస్టోలో పెట్టలేదు. ప్రధానమంత్రి

నరేంద్రమోదీ మోటార్లకు మీటర్లు పెట్టమంటున్నారు.. మోటార్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదని చెప్పాం. రూ.25 వేల కోట్లు నష్టమొచ్చినా భరిస్తామని చెప్పాం. ఏ ప్రభుత్వంలో ఎవరికి న్యాయం జరిగిందనేది ఆలోచించాలి. కొంతమందికి డబ్బులు వచ్చాక అహంకారం పెరిగింది. అసెంబ్లీ తొక్కనీయమని ప్రతిజ్ఞ చేస్తున్నారు. అసెంబ్లీకి పంపించేది మీరా... వాళ్లా?. రైతుబంధు దుబారా అంటున్నారు.. రైతుబంధు ఉండాలా వద్దా? రాష్ట్రంలో 24 గంటల కరెంట్... కావాలా.. వద్దా? ధరణి పోర్టల్‌తో మన భూములు భద్రంగా ఉన్నాయి. గిరిజనులకు పెద్ద ఎత్తున పోడుభూముల పట్టాలు ఇచ్చాం. ఒక్క ఇల్లందులోనే 48 వేల ఎకరాలకు పట్టాలు అందించాం అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఏపీ వాళ్లు చీకట్లో ఉన్నారు.. మన దగ్గర వెలుగు ఉందని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఏపీ, తెలంగాణ రోడ్లను పరిశీలించాలి. డబుల్ రోడ్ వస్తే మనది.. సింగిల్ రోడ్ వస్తే వాళ్లది. దళితుల శ్రేయస్సు గురించి ఎవరూ ఆలోచించలేదు. ఎందుకీ వివక్ష.. ఎందుకు వాళ్లపై దాడులు?. హుజూరాబాద్‌లో 100శాతం దళితబంధు అమలు చేశాం. ఆరునూరైనా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచేది.. బీఆర్ఎస్ పార్టీయే. ఖమ్మం జిల్లాకు చెందిన నేత అహంకారంతో మాట్లాడుతున్నారు. మేనిఫెస్టోలో కూడా పెట్టని ఎన్నో పథకాలు అమలు చేశాం. తెలంగాణ ఇస్తే.. ఎలా బతుకుతారని ఏపీ నేతలు మాట్లాడారు. తెలంగాణ కటిక చీకటి అవుతుందని ఆనాటి సీఎం కిరణ్ అన్నారని సీఎం కేసీఆర్ అన్నారు.

### కేసీఆర్ దోచుకున్న

# డబ్బులన్నీ కక్కిస్తా

(మొదటి పేజీ తరువాయి..)

ఇచ్చేశా. మొత్తం దేశం, తెలంగాణ అంతా నా ఇల్లు. అవసరమైతే కోట్లాది మంది ప్రజలు అక్కున చేర్చుకుంటారు. బీజేపీకి ఎవరైతే వ్యతిరేకంగా ఉంటారో వారిపైన ఈడీ, సీబీఐ కేసులు ఉంటాయి. కానీ, బీఆర్ఎస్ పైన ఇలాంటివేమీ ఉండవు. బీజేపీ పెద్దలు తెలంగాణకు వచ్చి ఓబీసీ వ్యక్తిని సీఎంగా చేస్తానంటారు. ఇక్కడ వారికి రెండు శాతం ఓట్లు వస్తే సీఎంని ఎలా చేస్తారు. వీళ్ల తీరు ఎలా ఉందంటే.. అమెరికా అధ్యక్షుడిగా ఓబీసీ వ్యక్తిని మోదీ అమెరికా వెళ్లి చెప్పినట్లుందన్నారు. మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, ఉత్తర్ ప్రదేశ్ ఎక్కడైనా కాంగ్రెస్ పోటీ చేస్తే, అక్కడ ఎంఐఎం అభ్యర్థులు ప్రత్యక్షం అవుతారు. వాళ్లంతా అక్కడ బీజేపీ అభ్యర్థులకు సాయపడడానికి వస్తారు. ఈ ఎంఐఎం వాళ్లకు డబ్బులు కూడా బీజేపీనే ఇస్తుంది. అందుకే ఎంఐఎం – బీజేపీ – బీఆర్ఎస్ పార్టీలు ఒకటే శక్తి. తెలంగాణలో బీజేపీ టైర్లు పంచర్ చేసినట్లుగానే కేంద్రంలో కూడా బీజేపీ టైర్లు పంచర్ చేస్తాము. ఇక్కడ తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్ గఢ్‌లో కూడా గెలవబోతున్నాం. తర్వాత కేంద్రంలోనూ గెలుస్తాం. అందరం కష్టపడి ఇక్కడ బీఆర్ఎస్‌ను ఓడిద్దాం. జనరల్ ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం అని రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు.

ఇదిలావుంటే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణకు అకస్మాత్తుగా రావడం హాట్ టాపిక్‌గా మారింది. అసలు రాహుల్ రాకపై ఎందుకో గానీ కాంగ్రెస్ నేతలు గోప్యత పాటిస్తున్నారు. రాహుల్ ఎక్కడికీ వెళ్లడం లేదంటూనే ఆయన కోసం కాంగ్రెస్ నేతలు కాన్వాయ్ సిద్ధం చేస్తున్నారు. గంట పాటు రాహుల్ బయటకు వెళ్లేలా కాంగ్రెస్ నేతలు లాన్ చేస్తున్నారు. అయితే ఆయన ఎక్కడకు వెళుతున్నారనేది మాత్రం బయటకు తెలియనివ్వడం లేదు. రాహుల్ ఈ సడెన్ విజిట్‌పై ఉత్కంఠ చోటు చేసుకుంది. రాహుల్ విజిట్‌పై పోలీసులు సైతం ఆరా తీస్తున్నారు. ఇప్పటి వరకూ రాహుల్ రాకపై కనీసం పోలీసులకు సైతం సమాచారం లేకపోవడం గమనార్హం. కాగా.. రాహుల్ గాంధీ బుధవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బస్సు యాత్ర చేపట్టారు. మధ్యాహ్నం కల్వకుర్తి, జడ్చర్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కల్వకుర్తిలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం నాలుగు గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో కార్నర్ మీటింగ్ చేపట్టారు. సాయంత్రం ఐదు గంటలకు రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్‌లో రైల్వే స్టేషన్ నుంచి బస్ స్టేషన్ కూడలి వరకు పాదయాత్ర చేస్తారు.మరోవైపు.. పార్టీ నేతలతో పలు అంశాలపై ఇప్పటికే నోవాటెల్‌లో చర్చలు జరిపారు. పెండింగ్ సీట్లపై టీపీసీసీ నేతలతో నిశితంగా చర్చించారు. ముఖ్యంగా కమ్యూనిస్టుల సీట్లపై ఇప్పటికే దాదాపు క్లారిటీ వచ్చినట్లుగా తెలుస్తోంది.ఈ సమావేశం తర్వాత.. సీనియర్ నేత వివేక్ వెంకటస్వామికి కండువా కప్పిన రాహుల్.. కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు.

## అధికారంలోకి రాగానే ఓబీసీ కులగణన

**నేటి ఫోకస్ న్యూస్, జడ్చర్ల-నవంబర్1:**

కాంగ్రెస్ పార్టీ దేశంలోనూ, తెలంగాణలోనూ అధికారంలోకి వస్తే కచ్చితంగా ఓబీసీ కులగణనకు తొలి ప్రాధాన్యత ఇస్తామని ఆ పార్టీ? అగ్రనేత రాహుల్? గాంధీ స్పష్టం చేశారు. ఓబీసీల శక్తి ఏంటో తెలుస్తుందన్న కారణంతోనే జనగణనకు బీజేపీ, బీఆర్?ఎస్? అంగీకరించడం లేదని విమర్శించారు. జడ్చర్లలో జరిగిన కాంగ్రెస్? విజయ భేరి బస్సు యాత్రలో రాహుల్? పాల్గొని ప్రసంగించారు. బీజేపీ, బీఆర్?ఎస్? పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. దేశాన్ని నడిపించడంలో ఓబీసీల పాత్ర ఎంతో ఉందని రాహుల్? గాంధీ అన్నారు. దేశంలో బీసీలు, ఆదివాసీలు, దళితులు ఎంతమంది ఉన్నారంటే ఎవరూ చెప్పలేరని తెలిపారు. దేశాన్ని రాజ్యసభ, లోక్?సభ సభ్యులు నడపరని.. పాలన మొత్తాన్ని 90 మంది ఐఏఎస్? అధికారులు మాత్రమే నడుపుతున్నారన్నారు. ఏ శాఖకు ఎన్ని నిధులివ్వాలన్నది వాళ్లే నిర్ణయిస్తారని వివరించారు. ఆ 90 మందిలో ఓబీసీలు, దళితులు ఎంత మంది ఉన్నారని ప్రశ్నించారు. దేశాన్ని నడపడంలో బీసీ, దళితులు, ఆదివాసీల భాగస్వామ్యం లేదా అంటూ ప్రశ్నించారు. ఆ 90 మందిలో ఓబీసీ అధికారులు కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారని.. 5 శాతం బడ్జెట్? మాత్రమే బీసీలకు కేటాయిస్తున్నారని విమర్శించారు. అందుకే బీసీల జనగణన జరగాలని డిమాండ్? చేస్తున్నామన్నారు. అందుకే దేశంలో ఎంతమంది ఓబీసీలు, గిరిజనులు, మైనారిటీలు ఉన్నారో తేలాలని రాహుల్? గాంధీ వివరించారు. బీజేపీ, బీఆర్?ఎస్?లకు ఓబీసీలకు అధికారం ఇవ్వడానికి ఇష్టపడటం లేదని మండిపడ్డారు. అందుకే కులగణనను రెండు పార్టీలు ఒప్పుకోవడం లేదని విమర్శించారు. నరేంద్ర మోదీ, కేసీఆర్?లు ఎమ్మెల్యే, ఎంపీల మాట వినరని రాహుల్? గాంధీ స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా కొద్ది మంది అధికారులే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. అంతకు ముందు కల్వకుర్తిలో జరిగిన కాంగ్రెస్? విజయభేరి సభ లో రాహుల్? మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెండు శాతం ఓట్లు రాని బీజేపీ.. బీసీ నేతను ఎలా సీఎం చేస్తుందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కేసీఆర్? కుటుంబం రూ.లక్ష కోట్లను దోచుకుందని ఆరోపించారు. ధరణి పోర్టల్?ను తీసుకొచ్చి.. పేద ప్రజల భూములను లాక్కున్నారని విమర్శించారు.

### కాంగ్రెస్‌తో లెఫ్ట్ పార్టీల పొత్తుపై

## కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి..)

సర్దుబాటుపై కాంగ్రెస్‌కు సీపీఎం డెడ్ లైన్ విధించింది. కాంగ్రెస్ నుంచి స్పందన లేకపోవటంతో ఒంటరిగా బరిలో ఉండాలని సీపీఎం నిర్ణయించింది. 5 నుంచి 8 స్థానాల్లో బరిలో ఉండాలని భావిస్తోంది. సీపీఐకు కేటాయించిన కొత్తగూడెం స్థానం కూడా ఇచ్చేందుకు కాంగ్రెస్ సుముఖంగా లేదు. కాంగ్రెస్ పొత్తు ధర్మం పాటించడం లేదని కమ్యూనిస్టులు అంటున్నారు. ఈ క్రమంలోనే తీవ్ర అసంతృప్తిలో కమ్యూనిస్టులు ఉన్నారు. కాంగ్రెస్‌తో పొత్తుపై ఉభయ కమ్యూనిస్టులు తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## నేడు మంథనిలో రాహుల్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

సమీపంలో మహిళా సదస్సులో రాహుల్ పాల్గొననున్నారు. సుమారు 5 వేల మంది మహిళలతో ఈ సభ జరగనుంది. ఆరు గ్యారంటీ పథకాలపై మహిళలకు రాహుల్ వివరించనున్నారు. సభ అనంతరం కుంగిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌ను పరిశీలించనున్నట్లు సమాచారం. బ్యారేజ్ వద్ద 144 సెక్షన్ కొనసాగుతోంది. రాహుల్ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరిశీలించారు. నెల రోజుల వ్యవధిలో మంథనిలో పర్యటించడం రాహుల్‌కు ఇది రెండోసారి.

## బీజేపీకి బిగ్ షాక్..

- రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి వివేక్ వెంకటస్వామి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్1:**

ఎన్నికల సమయంలో తెలంగాణ బీజేపీకి భారీ షాక్ తగిలింది. పెద్దపల్లి మాజీ ఎంపీ, తెలంగాణ బీజేపీ సీనియర్ నేత, ఆ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్ వివేక్ వెంకటస్వామి కమలం పార్టీకి గుడ్‌బై చెప్పారు. కేవలం రెండు వాక్యాలతో ఆయన తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించారు. ఉదయం 11 గంటల 20 నిమిషాలకు వివేక్ రాజీనామా లేఖ బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరింది. మధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని కలిసి వివేక్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తెలంగాణలో %దీ=రా%ను గద్దె దించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్‌లో చేరిన సందర్భంలో వివేక్ ప్రకటించారు. ఎన్నికల్లో టికెట్ తనకు ఇంపార్టెంట్ కాదని వివేక్ స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా తాను పనిచేస్తానని తెలిపారు. వివేక్ వెంకటస్వామి చేరికతో కాంగ్రెస్ పార్టీకి వెయ్యి ఏనుగుల బలం వచ్చినందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. దేశానికి గాంధీ కుటుంబం ఎంత అవసరమో, తెలంగాణకు వెంకటస్వామి కుటుంబం అంతే అవసరమని రేవంత్ అన్నారు. గాంధీ కుటుంబం, వెంకటస్వామి కుటుంబం మధ్య ఎప్పటి నుంచో అనుబంధం ఉందని గుర్తు చేశారు.వివేక్‌తో పాటు కుమారుడు వంశీ కూడా రాహుల్‌తో సమావేశం అయ్యారు. తన కుమారుడి కోసమే వివేక్ బీజేపీకి రాజీనామా చేసినట్లు ప్రచారం జరుగుతోంది. వివేక్ కుమారుడు వంశీకి కాంగ్రెస్ పార్టీ చెన్నూరు అసెంబ్లీ టికెట్ ఆశించినట్లుగా సమాచారం.

### ఢిల్లీ దొరలకు గల్లీ ప్రజలకు మధ్య

# పోరాటం..

(మొదటి పేజీ తరువాయి..)

ఉండగా.. రాహుల్?, డీకే శివకుమార్? తమకెందుకంటూ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హనుమంతుడి గుడిలేని ఊరు లేదు.. కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని తెలిపారు. కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆర్? అంటూ ఆనందం వ్యక్తం చేశారు. తెల్ల కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ కేసీఆర్? బీమా .. ప్రతి ఇంటికీ ధీమా పథకం అందిస్తామని మాటిచ్చారు. అన్నపూర్ణ పథకం ద్వారా అందరికీ సన్నబియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిని అభివృద్ధి చేసేందుకే కేసీఆర్? ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారని తెలిపారు. అందుకే నవంబరు 9న కేసీఆర్? నామినేషన్? వేస్తారని.. ఆరోజు అందరూ రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు కామారెడ్డి నియోజకవర్గం గురించే చర్చ జరుగుతోందని మంత్రి కేటీఆర్? తెలిపారు. కేసీఆర్? ఎందుకు అక్కడి నుంచే పోటీ చేస్తున్నారని జోరుగా చర్చలు సాగుతున్నాయని చెప్పారు. కామారెడ్డి రైతుల కల నెరవేర్చడానికే కేసీఆర్? పోటీ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ ఇచ్చే చాక్లెట్లకు ఆశ పడొద్దు.. బీఆర్?ఎస్? ఇచ్చే బిర్యానీ తినండి అంటూ చమత్కరించారు. ఇతర పార్టీలు డబ్బులిస్తే తీసుకొండి.. కానీ ఓటు మాత్రం గులాబీ పార్టీకే వేయాలని సూచించారు. తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్? తెలంగాణ ఇచ్చిందన్నారు. సోనియాని బలిదేవత, రాహుల్?ను ముద్ద పప్పు అని రేవంత్? రెడ్డి అన్నారని.. నాటి మాటలను గుర్తు చేశారు. రాహుల్? చెప్పినట్లు ఇది దిల్లీ దొరలకు, గల్లీ ప్రజలకు మధ్య పోరాటం అని అన్నారు.

### కేసీఆర్‌ను గద్దె దించాలంటే

## కలసి పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన నోవోటెల్ హోటల్ వద్ద మీడియాతో మాట్లాడుతూ వివేక్‌తో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ) ఫోన్‌లో మాట్లాడి కాంగ్రెస్‌లో చేరాలని కోరారని, ఆయన కోరిక మేరకు రాహుల్ సమక్షంలో పార్టీలో చేరారన్నారు. వివేక్ తిరిగి కాంగ్రెస్‌లో చేరడమంటే ఆయన సొంత కుటుంబంలో చేరినట్లేనని, ఆయన్ను కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానిస్తున్నానని రేవంత్ అన్నారు. వివేక్ చేరిక కాంగ్రెస్‌కు వెయ్యేనుగుల బలాన్ని చేకూర్చిందన్నారు. కీలక సందర్భంలో ఆయన కాంగ్రెస్‌లో చేరడంతో తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ రావాలనే ప్రజల ఆకాంక్షకు వివేక్ చేరిక బలాన్నిస్తుందని రేవంత్ వ్యాఖ్యానించారు. కాగా ఎన్నికల సమయంలో బీజేపీకి వరుస షాకులు తగులుతున్నాయి. తాజాగా మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీజేపీకి రాజీనామా చేసిన మాజీ ఎంపీ వివేక్‌తో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే ఫోన్ చేసి మాట్లాడారు. 'తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మీలాంటి వాళ్లు కాంగ్రెస్‌లోకి రావాలని కోరారు' ఖర్గే ఆహ్వానం మేరకు ఇవాళ నోవాటెల్‌లో రాహుల్ గాంధీని కలిసి పార్టీలో చేరారు.

# షర్మిలను దూరం పెట్టిన కాంగ్రెస్

- కమ్యూనిస్టులతో తేలని పొత్తులు
- ఆచితూచి అడుగుల వేస్తున్న నేతలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబరు 1:**

కమ్యూనిస్టులతో కాంగ్రెస్ పొత్తు పొసగడం లేదు. షర్మిల పార్టీని ఇప్పటికే దూరంపెట్టారు. ఆమెతో పొత్తు వల్ల పెద్దగా ఒరిగేది లేదన్న భావనలో కాంగ్రెస్ ఉంది. అందుకే సీట్ల పొత్తును దూరం పెట్టారని సమాచారం. కమ్యూనిస్టులతో పొత్తుకన్నా పొత్తు లేకుండా పోవడమే బెటర్ అన్నట్లుగా కాంగ్రెస్‌లో చర్చ సాగుతోంది. అందుకే సీట్ల పంచాయితీ తేలడం లేదన్న వాదన వినిపిస్తోంది. కమ్యూనిస్టుల ప్రభావం పెద్దగా ఎక్కడా కనిపించడం లేదు. కమ్యూనిస్టులకు టిక్కట్లు ఇచ్చే చోట్ల కాంగ్రెస్ నేతల కు మొడిచేయి చూపాల్సి ఉంటుంది. ఇప్పటికే పలుచోట్ల టిక్కెట్లు దక్కని ఆశావహులు గుర్రుగా ఉన్నారు. అందుకే అసెంబ్లీ స్థానాల కేటాయింపు అంశం ఒకపట్టాన తేలడంలేదు. అయితే పొత్తు ఆశలు దోబూచులాడుతూనే ఉన్నాయి. పొత్తు, సీట్లపై సీపీఐ, సీపీఎం ఏదో ఒక నిర్ణయం వెల్లడించాలనుకునే సమయానికి వాటితో కాంగ్రెస్ సంప్రదింపులకు దిగుతోంది. దీంతో పొత్తు ధర్మం అంటూ వామపక్షాలు తమ నిర్ణయం ప్రకటించడం లేదు. పొత్తుపై కాంగ్రెస్ ఏం చెబుతుందో వేచి చూడాలని సీపీఐ నిర్ణయించింది. వైరా, మిర్యాల గూడ స్థానాలు తమకు కేటాయిస్తే పొత్తుకు సమ్మతించాలని, లేనిపక్షంలో తమ దారి తాము చూసుకోవాలని సీపీఎం నిర్ణయించింది. సీపీఎం నిర్వహించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశంలో దాదాపు కాంగ్రెస్‌తో పొత్తు లేదనే సంకేతాలు ఇచ్చింది. కానీ బుధవారం నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో మాత్రం ఒకడుగు వెనక్కి వేసింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క... తమ్మినేనికి ఫోన్ చేసి పొత్తులపై తమ పార్టీలో చర్చిస్తున్నామని, స్పష్టత వస్తుందని చెప్పడంతో సీపీఎం బుధవారం తన నిర్ణయం ప్రకటించలేదు. గురువారం కూడా కాంగ్రెస్ స్పష్టత ఇవ్వకపోతే ఒంటరిగానే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఇదే సమయంలో కాంగ్రెస్‌తో సీపీఐకి పొత్తు కుదిరితే... సీపీఐ పోటీ చేసే స్థానాల్లో తమ పార్టీ పోటీలో ఉండదని తమ్మినేని అన్నారు. మరోవైపు సీపీఐ రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ తుది జాబితా ప్రకటించే వరకూ వేచి చూస్తామని, ఆ తరువాతే తమ నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. పొత్తుల కోసం పాకులాట ఎందుకంటూ ఇలాంటి చర్యలతో ప్రజల్లో పలుచన అవుతున్నామని, పార్టీ ప్రతిష్ఠ కూడా దెబ్బతింటుందని కొందరు నేతలు ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. పొత్తులో భాగంగా సీపీఐకి ఇవ్వాలనుకున్న చెన్నూరులోనూ తమ పార్టీ అభ్యర్థినే నిలపాలన్న నిర్ణయానికి కాంగ్రెస్ వచ్చినట్లు తెలుస్తోంది.

# రెండోసారి గెలిచిన చరిత్ర స్పీకర్లకు లేదు

- స్పీకర్ పోచారం ఆనవాయితీని తిరగరాస్తారా
- స్పీకర్‌గా గెలుపొందితే ఆయన రికార్డు సృష్టిస్తారు
- లేకుంటే ఓటమి ఆనవాయితీని కొనసాగిస్తారు



(నేటి ఫోకస్ న్యూస్-నిజామాబాద్,నవంబర్1)

సభాపతులుగా పని చేసిన వారు మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టడం అన్నది జరగలేదు. ఈ సంప్రదాయం ఉమ్మడి ఎపి నుంచే జరుగుతోంది. గతంలో సభాపతిగా ఉన్న మధుసూధనాచారి కూడా మరోమారోరు బరిలోకి దిగి ఓడిపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ సెంటిమెంట్ అలాగే కొనసాగుతోంది. దీంతో ఇప్పుడు బాల్కొండ నుంచి మరోమారు బరిలో దిగుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి గెలుపు ద్వారా ఆనవాయితీని బ్రేక్ చేస్తారా అన్న చర్చ సాగుతోంది. పోచారంనకు స్థానికంగా మంచి పేరుంది. ఆయన అభివృద్ధి వల్ల నియోజకవర్గం ఎంతగానో ప్రగతి సాధించింది. ప్రజలు కూడా వెన్నంటి ఉన్నారు. అయినా సెంటిమెంట్ వెన్నాడుతోంది. గత 25 సంవత్సరాలుగా స్పీకర్లుగా పని చేసిన వారు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవుతున్నారు. అసెంబ్లీలో స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తే ఓటమి పాలవుతారన్న సెంటిమెంట్ తెలంగాణలో బలంగా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటయ్యాక సేమ్ సీన్ రిపీట్ అవుతోంది. దీంతో స్పీకర్ పదవిని చేపట్టాలంటే వెనుకంజ వేస్తున్నారు. నాటి స్పీకర్ కావలి ప్రతిభా భారతి నుంచి మొన్నటి కోడెల శివప్రసాదరావు, మధుసూదనాచారి దాకా అందరూ ఓటమి పాలయ్యారు. అ999 నుంచి స్పీకర్లుగా పనిచేసిన వారిలో ఇప్పటి వరకు ఒక్కరు కూడా విజయం సాధించలేకపోయారు. స్పీకర్ ఓటమి సెంటిమెంట్‌ను ఏ ఒక్కరూ బ్రేక్ చేయలేకపోయారు. 1999లో తెలుగుదేశం పార్టీ హయాంలో పని చేసిన కావలి ప్రతిభా భారతి, 2004-2009 వరకు కాంగ్రెస్ హయాంలో స్పీకర్ గా పని చేసిన కెఆర్ సురేష్ రెడ్డి, 2009-2010 వరకు పని చేసిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఓటమి పాలయ్యారు. కిరణ్ కుమార్ స్పీకర్ గా పని చేసి...ఉమ్మడి ఏపీకి చివరి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2011 నుంచి 2014 వరకు స్పీకర్ గా పని చేసిన నాదెండ్ల మనోహర్ మళ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవలేదు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి పోటీ చేసిన కోడెల శివప్రసాద్ రావు విభజిత ఏపీకి తొలి స్పీకర్ గా పని చేశారు. 2019 ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి పోటీ చేసిన ఆయన అంబటి రాంబాబు చేతిలో ఓటమి పాలయ్యారు. ఇటు తెలంగాణలో భూపాలపల్లి నుంచి బీఆర్ఎస్ తరపున గెలిచిన మధుసూదనాచారి స్పీకర్ గా ఎన్నికయ్యారు. ప్రత్యేక తెలంగాణ ఆయన తొలి స్పీకర్‌గా ఉన్నారు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2018 నుంచి ఇప్పటి వరకు స్పీకర్ గా పని చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నుంచి బరిలోకి దిగారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ సెగ్మెంట్ నుంచి 1994లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం 2004 మినహా 1999, 2009, 2011 ఉపఎన్నికతోపాటు 2014, 2018 ఎన్నికల్లో విజయం సాధించారు. స్పీకర్ పదవిలో ఉన్న వారు తర్వాతి ఎన్నికల్లో ఓడిపోతున్నారు. ఈ సెంటిమెంట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కొనసాగుతూ వస్తోంది. రాష్ట్ర విభజన తెలుగు రాష్ట్రాలకు స్పీకర్లుగా పని చేసిన కోడెల శివప్రసాదరావు, మధుసూదనాచారి ఇద్దరు ఓటమి పాలయ్యారు. 2019లో కోడెల శివప్రసాదరావు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధుసూదనాచారికి బీఆర్ఎస్ పార్టీ కనీసం టికెట్ కూడా ఇవ్వలేదు. అయితే స్పీకర్ల సెంటిమెంట్‌ను పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధిగమిస్తారని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి మంత్రం పనిచేస్తుందా లేక సెంటిమెంటే పునరావృతం అవుతుందా అన్నది ఈ ఎన్నికల్లో తేలిపోనుంది. పోచారం విజయం సాధిస్తే ఆనవాయితీని బ్రేక్ చేసిన తొల ఇస్పీకర్‌గా చరిత్ర తిరగరాస్తారు.

# డబుల్ బెడ్రూం నిర్మాణంలో మొదటి స్థానంలో బాన్సువాడ

- నియోజకవర్గంపై పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ
- 11 వేలకు పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు



(నేటి ఫోకస్ న్యూస్-బాన్సువాడ,నవంబర్1)

బాన్సువాడ నియోజకవర్గం 1952 సంవత్సరంలో ఏర్పా టయ్యింది. ఇప్పటివరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి. నియో జకవర్గంలో గట్టి పట్టున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో ఆయనకు ఎదురులేకుండా పోయింది. 2011 నుంచి బాన్సువాడ సెగ్మెంట్‌లో గులాబీ జెండా ఎగురుతున్నది. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందారు. ముఖ్య మంత్రి కేసీఆర్‌తో తనకున్న సాన్నిహిత్యం వల్ల శ్రీనివాసరెడ్డి భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఇక్కడ 11 వేలకు పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్లను మం జూరు చేయించి నంబర్ వన్ స్థానంలో నిలి పారు. కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరోమారు శ్రీని వాస్‌రెడ్డిని విజయతీరాలకు చేర్చనున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొమ్మిదేండ్లలో రూ.10 వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. నిజాంసాగర్ నాన్ కమాండ్ ఏరియా ప్రాంతాలకు సాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో సిద్ధాపూర్‌లో రూ.200 కోట్ల వ్యయంతో మూడు చెరువులను కలిపి రిజర్వా యర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. రూ.300 కోట్లతో చందూర్, జాకోరా ఎత్తిపోతలను మం జూరు చేసింది. రూ.7 కోట్లతో కల్కి చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చింది. ఈ చెరువు తీరాన రూ.4 కోట్లతో ఆక్సిజన్ పార్కు, చిల్డ్రన్స్ పార్కును నిర్మించింది. బాన్సువాడ ఎడ్యుకేషన్ హబ్‌గా మారింది. ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల ఏర్పాటయ్యింది. ఎమ్మెల్యే పోచారం చొరవతో నర్సింగ్ కాలేజీ, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ, వృత్తి విద్యా కోర్సు కళాశాలలు, మహిళా కళాశాల, పోస్టు మెట్రిక్ వసతి గృహాలు అన్నీ కలిపి సుమారు 30 కళాశాలలు అందుబాటులోకి వచ్చాయి. రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశా లలు, హాస్టళ్లను మంజూరు చేయించారు. తాజా గా బాన్సువాడ పట్టణంలో రూ. 70 లక్షలతో ఉర్దూ మీడి యం జూనియర్ కళాశాల, రూ. 2.5కోట్లతో జూనియర్ కళాశాల భవనాలను నిర్మిం చారు. యువత కోసం రూ.2 కోట్లతో ప్రొఫెసర్ జయశంకర్ మినీస్టేడియాన్ని నిర్మిం చారు. బాన్సువాడ దవాఖానలో వసతులు మెరు గుపరిచారు. దాదాపు రూ.100 కోట్లతో ప్రభుత్వ దవాఖా నలను ఆధునీకరించి పేదలకు ఉచి తంగా కార్పొరేట్ తరహా వైద్య సేవలంది స్తున్నారు. దీంతో బాన్సువాడలోని ఏరియా దవాఖానకు మూడుసార్లు కాయకల్ప, నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ అవార్డు దక్కింది. రూ. 20కోట్ల నిధులతో మరో వంద పడకల మాతాశిశు దవాఖానను అందుబాటులోకి తెచ్చారు. దవాఖానకు బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ ఇనిషియేటివ్ అవార్డుతో గ్రేడ్-1 సాధించింది. కోటగిరి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని రూ.13 కోట్లతో 50 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేయించారు. పొతంగల్ పీహెచ్‌సీ.. కాయ కల్పతో పాటు మరో జాతీయ అవార్డుకు ఎంపికైంది.

## బిఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం : మంత్రి హరీశ్‌రావు



(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్1)

ఎల్బీనగర్‌లో మంత్రి హరీష్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నేత ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ప్రసన్న లక్ష్మి దంపతులు, ఇతర నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లా డుతూ.. రామ్మోహన్ గౌడ్ ఉద్యమకారుడని.. తమతో కలిసి పని చేశాడన్నారు. సహచరుడినీ కాపాడుకోవాలి అని వచ్చామని తెలిపారు. కష్టకాలంలో పార్టీ కోసం పని రామ్మోహన్ గౌడ్ పనిచేశారన్నారు. ముక్కు సూటితత్వం ఉన్న మనిషి అని పేర్కొన్నారు. రెండు సార్లు టికెట్ ఇచ్చామని... స్వల్ప మెజార్టీతో ఓడిపోయారని హరీష్ రావు తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు తోడ్పాటును రామ్మోహన్ గౌడ్ అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి టికెట్ ఆశించి భంగపడ్డారని హరీష్ రావు తెలిపారు. రామ్మోహన్ గౌడ్ కు బీఆర్ఎస్ పార్టీ తగిన ప్రాధాన్యమిస్తుందన్నారు. ఆయన వెంట వచ్చే కార్యకర్తలకు సైతం తగిన అవకాశాలు ఉంటాయన్నారు.పార్టీ ప్రతినిధిగా తాను వచ్చానన్నారు. కాంగ్రెస్ గెలిచేది లేదని.. డబ్బాలో రాళ్ళు వేసి కొడుతున్నారన్నారు. అన్ని సర్వేలు బీఆర్ఎస్ గెలుపు ఖాయం అంటున్నాయన్నారు. హైకమాండ్ ఢిల్లీలో ఉండే పార్టీ కావాలా? గల్లీలో ప్రజల మధ్య ఉండే పార్టీ కావాలా అని ప్రజలు ఆలోచిస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

## ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన మాగంటి గోపీనాథ్




(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్1)

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరోసారి ఎన్నికల నిబంధనలను ఉల్లం ఘించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్వార్లతో హల్‌చల్ చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎన్నికల ప్రచారంలో తల్వార్లతో కార్యకర్తలు హంగామా సృష్టించారు. ఎర్రగడ్డ ఎన్నికల ప్రచారంలో తల్వార్లతో విన్యాసాలు చేశారు. ఈ విన్యాసాలకు సంబంధించిన వీడియోను స్వయంగా ఎమ్మెల్యే మాగంటి తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ కార్యకర్తలు తల్వార్లతో పోటీ చేయడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే ఈ విన్యాసాలు జరిగే సమయంలో పోలీసులు అక్క డే ఉన్నా అడ్డుకోకపోవడంపై విపక్షాలు మండి పడుతున్నారు. ఎన్నికల నిబంధనలకు విరు ద్ధంగా ఆయుధాలు వాడటం ఏంటని ఈసీకి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు.

## అవకాశం ఇస్తే ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తా : తుమ్మల

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం)

కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మద్దతుగా బుధవారం తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమ కారులు ఆత్మీ య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలతోపాటు ఉద్యమకారులు డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, డాక్టర్ కేవీ కృష్ణారావు, ఎర్నేని రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమ కారులు తనకు సంఘీభావంగా నిలవడం మీ ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనమన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించానని, గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా శస్య శ్యామలం చేయడం కోసమే నాడు టీఆర్ఎస్ లో చేరానని, మోసకారి నాటకాల స్వార్థ పూరిత కేసీఆర్ ప్రభుత్వ వైఖరి నచ్చకే కాంగ్రెస్‌లో చేరానన్నారు. ఉద్యమ కారులకు ఇంటి స్థలాల వాగ్దానం ఆరు గ్యారంటీ పథకాల్లో ఉందన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం ఉద్యమ కారులు కథం తొక్కడం సంతోషమని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.




## బాత్రూం కిటికీ నుంచి పారిపోయిన యువతి

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 1)

స్టేట్‌హోంలో ఆశ్రయం పొందుతున్న యువతి అదృశ్యమైన సంఘటన హైదరాబాద్ లోని మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మల్లీశ్వరీ అనే యువతి కొంతకా లంగా మధురానగర్ డివిజన్ పరిధిలోని స్టేట్‌హోంలో ఉంటూ సమీపంలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ సెకెండ్ ఇయర్ చదువుతోంది. కాగా కడప జిల్లాకు చెందిన ప్రవీణ్ అనే యువకుడితో ఇన్‌స్టాగ్రాంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ క్రమంలో సోమవారం ఆర్ధ రాత్రి తన గది నుంచి బాత్రూం కిటికీలోనుంచి దూకి పారిపోయింది. తాను ప్రవీణ్ అనే యువకుడి ని ప్రేమించానని, అతనితో పాటు వెళుతున్నట్లు ఉత్తరంలో పేర్కొంది. స్టేట్‌హోం ఇన్‌చార్జి ముంతాజ్‌బేగం ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టుదలకు పరాకాష్ట..93 ఏళ్ల వయసులో పీహెచ్‌డీ పట్టా!



(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్ 1)

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన 83వ స్నాతకోత్సవంలో 93 ఏళ్ల రేవతి తంగవేలు ఆంగ్ల భాషలో పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. 1990లో అధ్యాపకురాలిగా పదవీ విర మణ చేసిన ఆమె సికింద్రాబాద్‌లోని కీస్ ఎడ్యుకేషనల్ సొసైటీలో కీలక బాధ్యతలు నిర్వహి స్తున్నారు. ఆంగ్లభాషలో వ్యాకరణం, వర్ణమాలతో పాటు పదాల కూర్పు వంటి అంశాలపై రేవతి తంగవేలు పరిశోధనలు చేశారు.




## బిజెపి అభ్యర్థుల మూడో జాబితాకు అధిష్ఠానం కసరత్తు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్1)

తెలంగాణ బీజేపీ అభ్యర్థుల మూడో జాబితాపై అధిష్టానం కసరత్తు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నివాసంలో తెలంగాణ కోర్ కమిటీ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కిషన్ రెడ్డి, డీకే అరుణ సహా కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రేపు తెలంగాణ బీజేపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. ఈరోజు సాయంత్రం బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంకానుంది. ఈ నేపథ్యంలో సీఈసీకి ముందు జేపీ నడ్డాతో కోర్ కమిటీ సభ్యులు మరోసారి భేటీ కానున్నారు. జనసేనకు ఇచ్చే స్థానాలు మినహా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు జరుగనుంది. అభ్యర్థుల ఎంపికపై కోర్ కమిటీ నివేదికను జేపీ నడ్డాకు కిషన్‌రెడ్డి అందించనున్నారు. రెండు రోజుల తరువాత జనసేనకు ఇచ్చే స్థానాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పొత్తులో భాగంగా జనసేనకు 8 లేదా 9 సీట్లు బీజేపీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## ప్రవళిక ఆత్మహత్య కేసులో మరో ట్విస్ట్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్1)

ప్రవళిక ఆత్మహత్య కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. శివరాం రాథోడ్ బెయిల్ రద్దు చేయాలని చిక్కడపల్లి పోలీసులు అప్పీల్ పిటిషన్ వేశారు. ఇప్పటికే ప్రవళిక ఆత్మహత్య కేసులో శివరాం రాథోడ్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసులు, శివరాం రాథోడ్ వ్యతిరేకంగా సాక్ష్యాలు సమర్పించనందున నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నాంపల్లి కోర్టు బెయిల్ రద్దు చేయ్యాడాన్ని చిక్కడపల్లి పోలీసులు సవాల్ చేశారు. ఇదే కేసు ఇన్‌స్పెక్టర్‌ను సీపీ సందీప్ శాండిల్య సస్పెండ్ చేశారు.

## కాంగ్రెస్‌తో లెఫ్ట్ పార్టీల పొత్తుపై కీలక భేటీ

### పొత్తులపై సుదీర్ఘచర్చ

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్1)



కాంగ్రెస్‌తో లెఫ్ట్ పార్టీల పొత్తుపై కీలక భేటీ జరగనుంది. గత కొద్దిరోజులుగా పొత్తుపై సందిగ్ధం కొనసాగుతోంది. కాసేపట్లో వేర్వేరుగా సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. పొత్తు, సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్‌కు సీపీఎం డెడ్ లైన్ విధించింది. కాంగ్రెస్ నుంచి స్పందన లేకపోవటంతో ఒంటరిగా బరిలో ఉండాలని సీపీఎం నిర్ణయించింది. 5 నుంచి 8 స్థానాల్లో బరిలో ఉండాలని భావిస్తోంది. సీపీఐకు కేటాయించిన కొత్తగూడెం స్థానం కూడా ఇచ్చేందుకు కాంగ్రెస్ సుముఖంగా లేదు. కాంగ్రెస్ పొత్తు ధర్మం పాటించడం లేదని కమ్యూనిస్టులు అంటున్నారు. ఈ క్రమంలోనే తీవ్ర అసంతృప్తిలో కమ్యూనిస్టులు ఉన్నారు. కాంగ్రెస్‌తో పొత్తుపై ఉభయ కమ్యూనిస్టులు తుది నిర్ణయం తీసుకోనున్నారు.

నేటి ఫోకస్ న్యూస్



# ప్రముఖ నటి మృతి





## మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం

మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ టీవీ నటి డాక్టర్ ప్రియ గుండెపోటుతో మరణించింది. 35 ఏళ్ల ప్రియ ప్రస్తుతం ఎనిమిది నెలల గర్భిణి. అక్టోబర్ 31న రెగ్యులర్ ప్రెగ్నెన్సీ చెకప్ కోసం ఆసుపత్రికి వెళ్లిన ప్రియ ఉన్నట్టుండి అక్కడ ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు విడిచింది. దీంతో వైద్యులు వెంటనే ఆమెకు ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీశారు. శిశువును ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న చిత్ర పరిశ్రమలోని ప్రముఖులు ప్రియ మృతికి సంతాపం తెలుపుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కాగా, మలయాళ టీవీ పరిశ్రమలో పాపులర్ నటులలో డాక్టర్ ప్రియ ఒకరు. 'కరుతముత్తు' పాపులర్ షోతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వివాహమైన తర్వాత ఆమె నటనకు విరామం తీసుకుంది. ప్రియ వృత్తిరీత్యా డాక్టర్ కూడా. తిరువనంతపురంలోని పీఆర్ఎస్ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తోంది. కాగా, సోమవారం కూడా మలయాళ ప్రముఖ నటి ఒకరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. 35 ఏళ్ల రెంజూష మీనన్ బలవన్మరణానికి పాల్పడింది. తిరునంతపురంలోని తన ఫ్లాట్‌లో విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.



# ఒకే ఫ్రేమ్‌లో ప్రముఖ నటులు

## వేదికపై కమల్, మోహన్‌లాల్, మమ్ముట్టి

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ స్టార్ హీరోల్లో టాప్‌లో ఉంటారు కమల్‌హాసన్, మోహన్‌లాల్, మమ్ముట్టి. తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండటమే కాదు.. పాన్ ఇండియా ఇమేజ్ విషయంలో ఒకరికొకరు పోటీ పడుతుంటారు. తమ విలక్షణ నటన తో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న ఈ ముగ్గురు హీరోలో ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఎలా ఉంటుంది. అభిమానులకు చూసేందుకు కనువిందుగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడలాంటి స్టిల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ ముగ్గురు వైట్ అండ్ వైట్ చొక్కా, పంచెకట్టులో సందడి చేయడం విశేషం. ఇంతకీ వీరంతా ఒక్క చోట చేరడం వెనుక స్పెషలేంటనుకుంటున్నారా..? కేరళ ప్రభుత్వం నిర్వహించే అతిపెద్ద వేడుక కేరళీయం 2023 (ఐవతీజీశ్రీవవఎజీఎ 2023)లో స్టార్ హీరోలంతా ఇలా మెరిశారు. నవంబర్ 1వ తేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకు తిరువనంతపురంలో జరగనున్న ఈ వేడుకలో కేరళ పురోగతి, విజయాలు, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి అందించడం లక్ష్యంగా సెమినార్లు, కార్యకలాపాలు, ప్రదర్శనలు, ఉత్సవాలు నిర్వహించనున్నారు. శోభన, మంజువారియర్‌తోపాటు పలువురు పారిశ్రామిక వేత్తలు, దౌత్యవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# హ్యాపీ బర్త్‌డే మై లవ్

## ప్రియురాలికి బర్త్‌డే విషెస్ చేసిన హృతిక్‌రోషన్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్‌రోషన్, స్టార్ హీరోయిన్ సబా ఆజాద్ ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. హృతిక్ పరస్పర అంగీకారంతో 2014లో సుసానే ఖాన్ నుంచి విడాకులు తీసుకున్న అనంతరం బాలీవుడ్ నటి సబా ఆజాద్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఇక వీరు గత కొంతకాలంగా కలిసే వుంటున్నారు. బాలీవుడ్‌లో జరిగిన పలు పార్టీలు, డిన్నర్ డేట్స్‌కు వీరిద్దరూ కలిసి హాజరవుతున్నారు. ఇక త్వరలోనే వీరి పెళ్లి జరగనుందని సమాచారం. ఇదిలా ఉంటే.. బుధవారం సబా ఆజాద్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ప్రియురాలితో కలిసున్న ఫొటోను హృతిక్ ఇన్‌స్టాలో షేర్ చేస్తూ .. సబా ఆజాద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. మనం అంతా ఒక ప్రదేశం కోసం వెతుక్కుంటాము, ఎక్కడైతే మనం ఆప్యాయత, స్ఫూర్తి, ఇంకా సురక్షితంగా అనిపించే తోడు ఉంటే చాలు అని. కేవలం మనం కలిసి "జీవితం మన వైపు విసిరే సాహసాలను ఎదురుకోవడనికి సిద్ధం" అని చెప్పగలిగే ప్రదేశం. అదే మన ఇల్లు. అక్కడే మనకు సాహసాలు మొదలు అవుతాయి. రోజు చేసే పనులు కూడా అద్భుతంగా అనిపిస్తాయి. ఇది నేను నీ నుండి నేర్చుకున్నాను సబా. నాతో ఉన్నందుకు కృతజ్ఞతలు. ఇంకా సాహసాలు చేద్దాం. హ్యాపీ బర్త్ డే మై లవ్ అంటూ హృతిక్ ఇన్‌స్టాలో రాసుకోచ్చాడు.

# రణ్‌వీర్‌కు నీతా అంబానీ ఫ్లయింగ్ కిస్..

రిలయన్స్ ఇండస్ట్రీస్ 'జియో వరల్డ్ ప్లాజా' పేరుతో దేశంలోనే అతిపెద్ద లగ్జరీ షాపింగ్ మాల్‌ను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్లాజాను మంగళవారం రాత్రి ఘనంగా ప్రారంభించారు. ఈ ప్లాజా ప్రారంభోత్సవంలో అంబానీ కుటుంబంతో పాటు పలువురు బాలీవుడ్, టాలీవుడ్ తారలు, ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. అంతా నలుపు రంగు దుస్తులు ధరించి మెరిసిపోయారు. కాగా, ఈ వేడుకలో జరిగిన ఓ ఆసక్తికర ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వేడుకలో బాలీవుడ్ స్టార్ నటుడు రణ్‌వీర్ సింగ్ హోస్ట్‌గా వ్యవహరించాడు. ఈ సందర్భంగా 'సింబ' చిత్రంలోని 'ఆంక్ మేరీ' అనే పాటకు డ్యాన్స్ చేసి అందరినీ ఉత్సాహపరిచారు. స్టేజ్ వద్ద ముందు వరుసలో భర్త ముకేశ్ అంబానీతో కలిసి కూర్చున్న నీతా అంబానీని ఉద్దేశిస్తూ.. 'నీతా భాబీ.. చాలా అందంగా, అద్భుతంగా ఉన్నారు' అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. దీనికి నీతా అంబానీ నవ్వుతూ.. రణ్‌వీర్‌కు ఫ్లైయింగ్ కిస్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

